## జాతీయ లోక్ అదాలత్‌లో 3,890 కేసుల పరిష్కారం



**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల 28న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 3,890 కేసులు పరిష్కరించబడ్డాయి. ఇందులో ఎంవీ యాక్ట్, డీడీ కేసులు 1,845, ఈ–పెట్టీ కేసులు 1,463, ఐపీసీ కేసులు 498, ఎస్ఎల్ఎల్ కేసులు 84 ఉన్నాయి. ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. పోలీస్, న్యాయ విభాగం సమన్వయంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

## నల్లగొండలో జాతీయ లోక్ అదాలత్ విజయం 7,624 కేసుల పరిష్కారం



**నల్లగొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 7,624 కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయి. పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర శాఖల సమన్వయంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి.వివరాలు ఇలా ఉన్నాయి: ఐఅ కేసులు 4,182, జు-ా్రావ్ఎ కేసులు 2,512, ఖ్రూజ కేసులు 886, ాూూ కేసులు 44.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లోక్ అదాలత్ లక్ష్యమని తెలిపారు. చిన్న కేసులను పరస్పర అవగాహనతో పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గి, ప్రజల సమయం మరియు ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా లోక్ అదాలత్ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## నేరేడుచర్లలో ఉచిత డయాబెటిస్ క్యాంప్



**నేరేడుచర్ల, డైనమిక్ న్యూస్** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాత నేరేడుచర్ల రామాలయం వద్ద ఆదివారం ఉచిత డయాబెటిస్ మరియు రక్తపోటు పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, మున్సిపల్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సమాజ సేవలో భాగంగా ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తోందని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని సూచించారు. శిబిరంలో సుమారు 75 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి ఎస్కే యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌పై దాడి చేసిన ముగ్గురు అరెస్ట్ -- రిమాండ్



**మాసాయిపేట్, డైనమిక్ న్యూస్** చేగుంట రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న పోలీసులపై దాడికి పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.శుక్రవారం సాయంత్రం రాంగ్ రూట్‌లో వచ్చిన కారు కారణంగా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, పోలీసులు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో డ్రైవర్ ఎరువ విజయ్ కృష్ణ పోలీసుల విధులకు అడ్డంకిగా మారి కానిస్టేబుల్‌పై దాడి చేయగా, అతని స్నేహితులు పవన్, బాలాజీ కూడా కలసి మరో పోలీస్‌ను గాయపరిచారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ సాముల రామిరెడ్డికి సన్మానం



**డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్** రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా విజయం సాధించిన సాముల రామిరెడ్డిని న్యూ లైఫ్ లింగగిరి సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పూలదండతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ప్రజా సేవలో చూపుతున్న నిబద్ధతను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తుమ్మకొమ్మ సుందర్ రావు, తుమ్మకొమ్మ నాగయ్య, తుమ్మకొమ్మ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బీజేపీ నాయకులు



**మఠం పల్లి, డైనమిక్ న్యూస్** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి గ్రామంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 132వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు కలిసి వీక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎన్ఆర్ఐ విభాగం కన్వీనర్, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీతో పాటు మండల, గ్రామ స్థాయి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా... హుజూర్ నగర్‌లో భారీ బైక్ ర్యాలీ



**డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలో ఆదివారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కోదాడ రోడ్‌లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం టౌన్ హాల్ వద్ద కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావంతో సమాజంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. పటేల్–పట్వారి వ్యవస్థ రద్దు, రూ.2 కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, బెల్లంకొండ రామాచారి గౌడ్, శీతల రోషపతి, ఆళ్ల భాగ్యమ్మ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 3,890 కేసుల పరిష్కారం



**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 3,890 కేసులు పరిష్కరించబడినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పరిష్కరించిన కేసుల్లో వీఎ యాక్ట్, ఐఅ కేసులు 1,845, జు–పెట్టీ కేసులు 1,463, ఖ్రూజ కేసులు 498, ాూూ కేసులు 84 ఉన్నాయి. పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర శాఖల సమన్వయంతో ఈ ఫలితాలు సాధ్యమైనట్లు తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా చిన్న కేసులు వేగంగా పరిష్కారం కావడంతో ప్రజల సమయం, ఖర్చు ఆదా అవుతుందని ఎస్పీ చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## నల్లగొండలో లోక్ అదాలత్ ఘన విజయం 7,624 కేసుల పరిష్కారం



**నల్లగొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** నల్లగొండ జిల్లాలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 7,624 కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.పరిష్కరించిన కేసుల్లో ఐఅ -- 4,182, జు-ా్రావ్ఎ -- 2,512, ఖ్రూజ -- 886, ాూూ -- 44 కేసులు ఉన్నాయి. పోలీస్, న్యాయ విభాగాలు మరియు ఇతర శాఖల సమన్వయంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి.లోక్ అదాలత్ ద్వారా చిన్నచిన్న కేసులను వేగంగా పరిష్కరించడంతో కోర్టులపై భారం తగ్గడమే కాకుండా, ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## నేరేడుచర్లను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

**ఏప్రిల్ 1న కీలక సమావేశానికి పిలుపు -- ధనుంజయ నాయుడు**



**నేరేడు చర్ల, డైనమిక్ న్యూస్** నేరేడుచర్లలో అసెంబ్లీ నియోజకవర్గ ఏర్పాటు కోసం సకల జనులు ఐక్యంగా ముందుకు రావాలని సామాజిక కార్యకర్త ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 1న విశ్వబ్రాహ్మణ సంఘం భవనంలో జరిగే సమావేశానికి ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో నేరేడుచర్లకు ఇది కీలక అవకాశమని తెలిపారు. ఇతర ప్రాంతాలను కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు.ఇప్పుడే నేరేడుచర్ల నియోజకవర్గం సాధించుకోకపోతే మరో 50 సంవత్సరాలు అవకాశం రాదని హెచ్చరించారు. అన్ని పార్టీల నాయకులు జెండాలు పక్కన పెట్టి, తెలంగాణ సాధనలా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గం ఏర్పడితే పోలీస్ సర్కిల్ కార్యాలయం, ఎమ్మెల్యే నివాసం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## హరికృష్ణ మృతితో పాలకవీడులో అలుముకున్న విషాదఛాయలు





**పాలకవీడు మార్చి 29 ( డైనమిక్ న్యూస్ )** పాలకవీడు మండల కేంద్రంనకు చెందిన పురోహితుడు కందాల హరికృష్ణ (45)ఆదివారం ఉదయం మిర్యాలగూడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మరణించగా పాలకవీడు మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యువకుడైనహరికృష్ణ మండలకేంద్రంతోపాటునాగిరెడ్డిగూడెం,బొత్తాలపాలెం ,అలింగాపురం, ఎల్లాపురం తదితర దేవాలయాల్లో నిత్య పూజలు చేయడంతోపాటు వివిధ కార్యక్రమాలు ,పౌరోహిత్యం చేస్తుండటంతో మండల వ్యాప్తంగా ప్రజలు శోకసంద్రంలోమునిగిపోయారు.హరికృష్ణ మరణంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.మృతుడు హరికృష్ణ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి టీడీపీ కృషి: కోడే వాసుదేవరావు



డైనమిక్ న్యూస్ మోతే మార్చి 29 మోతేలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కోడె వాసుదేవరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భావం నుంచి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భయ్యా నారాయణ, రాములు, రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పంచాంగ పఠనంతో అవగాహన కార్యక్రమం




**మోతే, డైనమిక్ న్యూస్** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, తెలుగు పండితుడు రాచకొండ ప్రభాకర్ ఆదివారం మోతే మండలం మామిళ్లగూడెం గ్రామంలో జరిగిన వారసంతలో బ్రాహ్మణ వేషధారణలో వినూత్నంగా ఉగాది పంచాంగ పఠనం నిర్వహించారు.ఈ సందర్భంగా పరాభవ నామ సంవత్సరంలో మత్తు పదార్థాలకు బానిసలైతే అవమానం, వ్యయం పెరిగి ఆదాయం తగ్గుతుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటే గౌరవం, ఆదాయం పెరుగుతాయని సూచించారు.అలాగే రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోతే ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. యువత లక్ష్యంతో కృషి చేసి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకట్, నారాయణ, నరేష్, జయకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థుల పేపర్ ప్రజంటేషన్




**డైనమిక్ న్యూస్, మార్చి 29, సూర్యాపేట :** విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ వనం సత్యేందర్ అన్నారు. అసోసియేషన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం కళాశాల ఆవరణలో టెక్నికల్ పేపర్ ప్రజంటేషన్, క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పలు కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళావాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రాజు, సీ ఎస్ ఇ హెచ్. ఓ.డి. డాక్టర్ సిహెచ్.సురేష్కుమార్, సి ఎస్ ఎం హెచ్. ఓ.డి. డాక్టర్ జి.వెంకటేష్, , సూపరింటెండెంట్ కె.జానకిరాములు మరియు బి.శ్రీనివాస్, లైబ్రేరియన్ పి.వేకన్న, అధ్యాపకులు పి.రత్తయ్య, పి.అర్చన, ఎం.శ్రవంతి, కె. కల్పన, వి. గ్రీష్మనంద, కె. రాకేష్, ఏ.స్వాతి (ఇంగ్లీషు )తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి



**డైనమిక్ న్యూస్, మార్చి 29, సూర్యాపేట :** మొబైల్ షాపు యజమానులు కంపెనీ బ్రాండ్లను విక్రయించడం ద్వారా అమ్మకాలు పెంచుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి అన్నారు. ఆదివారంసూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని వారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 లో సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ ఏర్పడినప్పుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతులు మీదుగా మొదట గా కార్యాలయాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కార్పొరేట్ సంస్థలకు దీటుగా మొబైల్ షాప్ యజమానులు సేవలను అందించాలని, కస్టమర్లకు నాణ్యత గల సర్వీసింగ్ ఇవ్వాలని అన్నారు. మొబైల్ యాక్సెసరీస్ అమ్మకాలు పెంచుకోవాలని అన్నారు. దాదాపు 400 మంది సబ్యులు సూర్యాపేట పట్టణ మొబైల్ షాప్స్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండడం సంతోషంగా ఉందని అన్నారు. ఎవరైనా డుప్లికేట్ మొబైల్స్ అమ్ముతున్నారని తెలిస్తే అసోసియేషన్ ద్వారా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, నాయకులు మొరిశెట్టి లక్ష్మాది అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ పాషా , ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సూరి, కోశాధికారి మాడుగుల జయ ప్రసాద్ మొబైల్ షాప్ యజమానులు బెలిదేముకుందం, యర్రమల్ల ప్రసాద్, బండి శ్రీనివాస్, బత్తుల శశిదర్, ఉప్పల శ్రవణ్ కుమార్, జాల గిరి ప్రసాద్, రమేష్ రెడ్డి, నరేష్, మీర, చల్లా శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరు కళ్యాణ మహోత్సవాలు ఆరంభం

**డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్ మార్చి 30:** శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం బూరుగడ్డలో ఈరోజు చైత్ర శుద్ధ ఏకాదశి సాయంత్రం 6 గంటలకు తొలక్కం (ఆరంభం) సేవకాలం అనంతరం తీర్థప్రసాద వినియోగ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో: – అధ్యాపక స్వాములు ముడంబై అనంత ఆచార్యులు ముడుంబై శ్రీరంగాచార్యులు. ముడుంబై శీనాధచార్యులు. రమాదేవి. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు:– యరగానీ సతీష్. అద్దంకి సంధ్య. మరియు అద్దంకి నాగేశ్వరరావు. యరగాని సుజాత. లక్ష్మీ. పుష్ప. మరియు ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. రమేష్. తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

